మిషన్ భగీరథ అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

- మిర్యాలగూడ ఎమ్మెల్యే బీఎల్ఆర్

మిర్యాలగూడ, జనవరి 12: నియోజకవర్గ వ్యాప్తంగా తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మిషన్ భగీరథ నీటి సరఫరా పై సీఈ, ఎస్ఈ, ఈఈ, డీఈ, ఏఈతోపాటు శుక్రవారం ఆయన పట్టణంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్‌తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వివిధ గ్రామాల్లో, పట్టణంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని దానిని వెంటనే పరిష్కరించాలన్నారు. నియోజకవర్గంలో ఎక్కడైనా సమస్య ఏర్పడితే తన దృష్టికి తీసుకొచ్చి సంబంధిత ఉద్యోగి సమస్యను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. ఈ సీజన్‌లో వానలు సరిగా లేకపోవడం వల్ల నాగార్జునసాగర్ జలాశయంలో నీటి లభ్యత తక్కువగా ఉన్నందున చాలా మంది రైతులు బోర్లు వేసుకోని వ్యవసాయం చేస్తున్నారని, రానున్న వేసవిలో భూగర్భజలాలు తగ్గి తాగునీటి సమస్య ఏర్పడే ప్రమాదం ఉన్నందున అధికారులు ఇప్పటి నుంచే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో మిషన్ భగీరథ సీఈ మధుబాబు, ఎస్ఈ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్‌రావు, డీఈ సాయిలక్ష్మి ఏఈలు పాల్గొన్నారు.

క్యాంప్ గ్రౌండ్ అభివృద్ధికి కృషి

మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్పీ క్యాంప్ గ్రౌండ్ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం క్యాంప్ రిజిస్టర్ అభివృద్ధి కమిటీ సభ్యులు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిను కలిసి నోట్ పుస్తకాలు అందించి గ్రౌండ్ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రౌండ్‌లో తాగునీటి వసతి, మరుగుదొడ్లు, పాదచారులకు ఇబ్బందులు లేకుండా వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో గ్రౌండ్ అభివృద్ధి కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు అతీఫ్, మోసిన్‌అలీ, బంజారా ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మాలోతు దశరథనాయక్, కౌన్సిలర్ జాని ఉన్నారు.

నల్లగొండలో పట్టణాభివృద్ధి పనుల పరిశీలన

కూరగాయల వ్యాపారులతో మాట్లాడుతున్నకలెక్టర్ హరి చందన

నీలగిరి, జనవరి 12. నల్లగొండ పట్టణంలో చేపట్టిన సుందరీకరణ పనులను కలెక్టర్ దాసరి హరిచందన శుక్రవారం పరిశీలించారు. ఐటీ టవర్, ప్రధాన జంక్షన్లు, ప్రతిపాదిన పుడ్ బజార్, సమీకృత వెజ్, నాన్‌వెజ్ మార్కెట్, బీట్ మార్కెట్ వద్ద గల రైతుబజార్‌లను ఆమె పరిశీలించారు. అక్కడి కూరగాయల రైతులతో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మేకల అభినవ్ స్టేడియం, ఇండోర్ స్టేడియం సందర్శించారు. ఇండోర్ స్టేడియంలోని స్విమింగ్‌పుల్‌ను రిపేరులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

కౌంటింగ్ సెంటర్ పరిశీలన

అనంతరం పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో తిప్పర్తి మండలం అనిశెట్టి దుప్పలపల్లిలోని రాష్ట్ర గిడ్డంగుల కేంద్రాన్ని కౌంటింగ్ సెంటర్ కోసం పరిశీలించారు. నల్లగొండ పార్లమెంట్ పరిధిలోని జిల్లాలోని నాలుగు, సూర్యాపేట జిల్లాలోని మూడు అసెంబ్లీ నియోజక వర్గాలు రానున్నందున అందుకు అనుగుణంగా స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ రూమ్‌లు ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత కేశవ్, మున్సిపల్ కమిషనర్ కందుకూరి వెంకటేశ్వర్లు, ఆర్డీఓ రవి, పంచాయతీ రాజ్ ఎస్ ఈ తిరుపతయ్య, ఈఈ భూమన్న, పబ్లిక్ హెల్త్ ఈఈ సత్యనారాయణ, తాసీల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ డీఈలు పాల్గొన్నారు.

క్రీడా పోటీలు ప్రారంభం

నల్లగొండ రూరల్ :వివేకానంద జయంతి పురస్కరించుకొని మేకల అభినవ్ స్టేడియంలో నిర్వహించిన తైక్వాండో ,బ్యాడ్మింటన్, క్రికెట్ పోటీ లను కలెక్టర్ హరిచందన ప్రారంభించి మాట్లాడారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాటిల్ హేమ ంత్ కేశవ్ , మక్బూల్ ఆహ్మద్ పాల్గొన్నారు.

ప్రజా పాలన దరఖాస్తుల కంప్యూటరీకరణ పూర్తి చేయాలి

- మున్సిపల్ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి

ఆన్‌లైన్ చేస్తున్న దరఖాస్తులను పరిశీలిస్తున్న రీజినల్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి

దేవరకొండ, జనవరి 12 : ప్రజాపాలన దరఖాస్తులను కంప్యూటరీకరణ త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. దేవరకొండ పట్టణంలోని ఎంకేఆర్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం దరఖాస్తులను ఆన్‌లైన్ చేస్తున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే 90 శాతం ఆన్‌లైన్ పూర్తి చేసినట్లు కమిషనర్ వివరించారు. లబ్ధిదారుల వివరాలను నమోదు లో తప్పులు లేకుండా చూడాలని సూచించారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, వార్డు సిబ్బంది పాల్గొన్నారు.

పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలి : సీపీఐ

దేవరకొండ, జనవరి 12 : జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహరెడ్డి అన్నారు. ఆ పార్టీ స్థానిక కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన పార్టీ నియోజకవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్ ప్రాజెక్టులపై దృష్టి పెట్టి పూర్తిచేసి నియోజకవర్గం పరిధిలోని ప్రతి ఎకరానికి సాగు నీరు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజాపాలనలో ఐదు గ్యారెంటీలు దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ అందేలా చూడాలన్నారు. జూలూరి వెంకటనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పార్టీ నాయకులు పల్లా దేవేందర్‌రెడ్డి, బొడ్డుపల్లి వెంకటరమణ, ఎండీ మైనోద్దీన్ పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

- టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగమణి

మాడ్గులపల్లి, జనవరి 12: విద్యారంగంలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగమణి అన్నారు. మండలకేంద్రంలో శుక్రవారం ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను చేపట్టాలని, ఖాళీలను వెంటనే భర్తీ చేయాలన్నారు. అనంతరం సంఘం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా కుంచం రాంబాబు, ఉపాధ్యక్షులుగా శ్రీలేఖ, వెంకటయ్యతోపాటు మరికొందరిని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కోట్యానాయక్, అందె సైదయ్య, బక్కా శ్రీనివాస్, నర్రా శేఖర్‌రెడ్డి, ఆనంద్‌కుమార్, విజయ్‌భాస్కర్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాగమణి

'పట్టభద్రులు ప్రతి ఒక్కరూ ఓటును నమోదు చేసుకోవాలి'

నీలగిరి, జనవరి 12. ఉమ్మడి వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గంలో అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలని కలెక్టర్ దాసరి హరిచందన కోరారు. కలెక్టరేట్‌లో శుక్రవారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆమె సమావేశం నిర్వహించారు. గ్రాడ్యుయేట్స్ నియోజకవర్గాన్ని సంబంధించి ప్రతి ఎన్నికకు కొత్త ఓటర్ జాబితా రూపొందించనున్న నేపథ్యంలో గతంలో ఓటు వేసిన వారు కూడా తిరిగి తప్పని సరిగ్గా తాసీల్దార్ కార్యాలయంలో లేదా ఆన్‌లైన్ (ceotelangana.nic.in అనే వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్) ద్వార ఫిబ్రవరి 6లోపు నమోదు చేసుకోవాలన్నారు. వాటిని పరిశీలించి ఫిబ్రవరి 24 నాడు ముసాయిదా ఓటర్ జాబితా విడుదల చేయనున్నట్లు చెప్పారు. దానిపై అభ్యంతరాలు ఉంటే ఫిబ్రవరి 24 నుంచి మార్చి 14 వరకు స్వీకరించి ఏప్రిల్ 4న తుది జాబితా విడుదల చేస్తామని ఆమె పేర్కొన్నారు. సమావేశంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు శంకర్ నాయక్, గుమ్మల మోహన్ రెడ్డి , బీఆర్ఎస్ నాయకులు బక్క పిచ్చయ్య పాల్గొన్నారు.

కట్టంగూర్ : మునుకుంట్లలో వివేకానంద చిత్రపటానికి పూలమాల వేస్తున్న యువజన సంఘం సభ్యులు

దేవరకొండ: స్పోర్ట్స్ అసోసియేషన్ భవన్‌లో వివేకానంద స్వామి చిత్రపటానికి పూలమాల వేస్తున్న అధ్యక్షుడు ఎన్‌వీటీ

పీఏపల్లి లో వివేనందుడి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న యువజన సంఘం నాయకులు

ఘనంగా వివేకానంద జయంతి

స్వామి వివేకానంద జయంతిని జిల్లా వ్యాప్తంగా శుక్రవారం నిర్వహించారు. అన్ని మండలాల్లో పలు యూత్ సంఘాల ఆధ్వర్యంలో వివేకానందుడి విగ్రహాలు, చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. పలు ప్రాంతాల్లో రక్తదాన శిబిరాలు, సేవా కార్యక్రమాలు చేపట్టారు. అలాగే సంఘాల ఆధ్వర్యంలో క్రీడాపోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

-నమస్తే తెలంగాణ న్యూస్ నెట్‌వర్క్

నల్లగొండ : ఎన్‌జీ కళాశాలలో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న డీఈఓ, కళాశాల ప్రిన్సిపాల్

ఎంజీయూలో వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు

మిర్యాలగూడ కేఎన్ఎం కళాశాలలో...

ఎమ్మెల్యే బాలూ నాయక్‌ను సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- నేరేడుగొమ్ము మండల సర్వసభ్య ఎమ్మెల్యే బాలూనాయక్

నేరేడుగొమ్ము(చందంపేట), జనవరి 12 : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించేలా కృషి చేస్తానని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. మండల అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలన్నారు. అనంతరం సర్పంచులు, ఆయా శాఖల అధికారులు ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్‌ను సన్మానించారు.సర్పంచుల పదవీ కాలం ముగిస్తున్న తరుణంలో వారికి ఇదే చివరి సర్వసభ్య సమావేశం కావడంతో ఎమ్మెల్యే సర్పంచులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పద్మ, జడ్పీటీసీ బాలునాయక్, ఎంపీడీఓ ఝూన్సీ లక్ష్మిబాయి, తాసీల్దార్ అరుణమ్మ, పీఏసీఎస్ చైర్మన్లు జాలె నర్సింహారెడ్డి, బాలయ్య, ముక్కమల వెంకటయ్య, లోకసాని కృష్ణయ్య, ఎంపీటీసీ బిక్కు నాయక్, పాపానాయక్, రమేశ్, యుగేందర్ రెడ్డి, భోజ్యానాయక్, హరికృష్ణ, పాల్గొన్నారు.

అయోధ్య రాముడి అక్షింతల పంపిణీ

చిట్యాల: అక్షింతలకు పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

చిట్యాల, జనవరి 12 : అయోధ్య రామాలయం నుంచి చిట్యాలకు వచ్చిన అక్షింతలను చిట్యాలలో శుక్రవారం ఇంటింటికీ పంపిణీ చేశారు. శివాలయానికి చేరుకున్న అక్షింతలను ఊరేగింపుగా కనకదుర్గ ఆలయం వద్దకు తీసుకు వచ్చి దౌలతాబాదు వాసుదేవశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అక్షింతలను వార్డుల వారీగా ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, కౌన్సిలర్లు జమాండ్ల జయమ్మాశ్రీనివాస రెడ్డి, పందిరి గీతారమేష్, సిలివేరు మౌనికా శేఖర్, కోఆప్షన్ సభ్యుడు పాటి మాధవరెడ్డి, ఆర్ఎస్ఎస్ బాధ్యుడు త్రి విక్రమ్, కరసేవకుడు కన్నెబోయిన మహలింగం, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, శివాలయం, కనకదుర్గ ఆలయాల చైర్మన్లు రంగా వెంకటేశ్వర్లు, శీలా సత్యనారాయణ, కూరెళ్ల శ్రీను, పందిరి శ్రీనివాసులు, కలకుంట్ల రవి, గంజి గోవర్ధన్, చికిలం మెట్ల అశోక్ పాల్గొన్నారు.

అవంతీపురంలో..

మిర్యాలగూడ రూరల్ : అయోధ్యరామ మందిరంలో నుంచి వచ్చిన అక్షింతలను మండలంలోని అవంతీపురం వేంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామంలో ఊరేగించారు. అనంతరం ఇంటింటికీ అక్షింతలను అందజేశారు. కార్యక్రమంలో గుంటూరు రాధాకృష్ణమాచార్యులు పాల్గొన్నారు.

స్వామి వివేకానంద విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ

కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్

మిర్యాలగూడ, జనవరి 12: పట్టణంలో స్వామి వివేకానంద విగ్రహ ఏర్పాటకు మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివేకానంద విగ్రహ ఏర్పాటుకు తనవంతు సహాయ, సహకారాలు అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు చిలుకూరి రమాదేవీశ్యామ్, ఉదయ్‌భాస్కర్, సైదిరెడ్డి, విగ్రహ ప్రతిష్ఠ సమితి గౌరవాధ్యక్షుడు చీదెళ్ల సత్యనారాయణ, అధ్యక్షుడు గార్లపాటి ఉమాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు బొలిశెట్టి భిక్షపతి, రామ్‌కుమార్, మదన్‌మోహన్, కరుణాకర్, సుధాకర్, గంజి సుధాకర్, తిప్పన వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేత

మిర్యాలగూడ రూరల్ : మండలంలోని ఆలగడపలో వివేకానంద కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయ సింహారెడ్డి పాల్గొని వివేకా నందుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు అందజేశారు. కార్యక్రమంలో మాజీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు నామిరెడ్డి యాదగిరిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రామకృష్ణ, మార్కెట్ మాజీ సభ్యుడు వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు పూసపాటి రాజయ్య పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకంపై సామాజిక తనిఖీ

సామాజిక తనిఖీలో పాల్గొన్న అధికారులు

చిట్యాల, జనవరి 12 : జాతీయ ఉపాధి హామీ పథకం కింద మండలంలో 2022-23 ఆర్థిక సంవత్సరంలో నిర్వహించిన పనులపై స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో వద్ద ఓపెన్ ఫోరం నిర్వహించారు. ఈ నెల 3 నుంచి 11 వరకు వివిధ గ్రామాల్లో సభలు నిర్వహించి శుక్రవారం చిట్యాలలో మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో చేపట్టిన పనులను వివరాలను, కూలీలకు చెల్లించిన చెల్లింపులను చదివి వినిపించారు. కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ కాళిందిని, అడిషనల్ డీఆర్డీఓ కే.నవీన్ కుమార్, ఏపీడీ వై.ఉపేందర్‌రెడ్డి, ఎంపీడీఓ బీ.లాజర్,అంబుడ్స్‌మెన్ గోరి, వేణుగోపాల్ రెడ్డి, ఏపీఓ శ్రీలత పాల్గొన్నారు.

హాలియా మున్సిపాలిటీ అభివృద్ధిపై ఎమ్మెల్యే సమీక్ష

హాలియాలో సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి

హాలియా, జనవరి 12 : హాలియా మున్సిపాలిటీ అభివృద్ధిపై నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి గురువారం రాత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. హాలియా మున్సిపాలిటీ అభివృద్ధికి కావాల్సిన నిధులు, మున్సిపాలిటీలో ఉన్న సమస్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. మున్సిపాలిటీలో సత్వరం చేపట్టాల్సిన పనులు, పెండింగ్‌లో ఉన్న పనులు, ప్రత్యేకంగా డ్రైనేజీ సమస్యలు, తాగునీటి వసతి, విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూ చించారు. కార్యక్రమంలో హాలియా మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డి అధికారులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

చిట్యాల, జనవరి 12: ఆసరా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని వనిపాకల ప్రాథమిక పాఠశాలలో గురుకుల పాఠశాల పరీక్షకు ఉపయోగపడే స్టడీ మెటీరియల్‌ను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు మేడి హరికృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకొని గురుకుల పాఠశాల ఎంట్రెన్స్‌లు ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు కార్యక్రమంలో సర్పంచు మేడి లింగమ్మా నర్సింహ, హెచ్ఎం కౌసల్య, మేడి ఉపేందర్, ఎల్లాచారి, లింగస్వామి, సైదులు పాల్గొన్నారు.

బైక్ దొంగకు రిమాండ్

హాలియా, జనవరి 12 : హాలియా ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఈ నెల10న చోరీకి గురైన బైక్‌ను స్వాధీనం చేసుకోవడంతో పాటు దొంగను అరెస్ట్ చేసి కోర్టుకు రిమాండ్ చేసినట్లు ఏఎస్ఐ బావుసింగ్ శుక్రవారం తెలిపారు. హైదరాబాద్ ఓల్డ్ బోయినపల్లికి చెందిన గన్నేరు రాజశేఖర్ సొంత బైక్‌పై హాలియాకు వచ్చాడు. బస్టాండ్ వద్ద బైక్ పార్క్ చేసి పని ముగించుకొనివచ్చి చూడగా బైక్ మాయమైంది. దాంతో రాజశేఖర్ ఈ నెల 10న హాలియా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో శుక్రవారం అలీనగర్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా పెద్దవూర మండలం కుంకుడు తండా నుంచి నల్లగొండకు బైక్‌పై వెళ్తున్న రమావత్ రవిని అనుమానాస్పదంగా కనిపించడంతో ఆయన్ని ఆపి విచారించగా బైక్ చోరీ చేసిన నేరం అంగీకరించినట్లు ఏఎస్ఐ తెలిపారు. రవి కొంతకాలంలో హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నా డు. అప్పుడప్పుడు ఊరికి వచ్చి చుట్టూ పక్కల గ్రామాల్లో దొంగతనం చేసి తిరిగి హైదరాబాద్‌కు వెళ్తున్నాడు. రవిపై 18 ఆస్తి సంబంధమైన కేసులు ఉన్నాయి. పలు మార్లు జైలుకు వెళ్లి వచ్చాడు. దాంతో నిందితుడిని కోర్టుకు రిమాండ్ చేసినట్లు ఏఎస్ఐ చెప్పారు.

అన్నదానం చేస్తున్న కుటుంబ సభ్యులు

కళ్లెం యాదగిరిరెడ్డి జయంతి

నల్లగొండ సిటీ జనవరి 12 : పానగల్ చారుమతి చైల్డ్‌కేర్ సెంటర్‌లో తెలంగాణ తొలిదశ ఉద్యమ కారుడు దివంగత కళ్లెం యాదగిరిరెడ్డి 81వ జయంతి శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పిల్లలకు భోజనం, స్వీట్లు, పండ్లు పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు భీష్మారెడ్డి, నేచర్ స్మార్ట్ సిటీ సభ్యులు పాల్గొన్నారు.

15న ముగ్గుల పోటీలు

మునుగోడు,జనవరి 12 : సంక్రాంతిని పురస్కరించుకొని జడ్పీటీసీ నారబోయిన స్వరూపరాణి ఆధ్వర్యంలోఈ నెల 15న మండల కేంద్రంలోని సెంట్‌జోసఫ్ పాఠశాల ఆవరణలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు శుక్రవారం ఆమె ప్రకటనలోతెలిపారు. వివరాలకు 9666066237 ఫోన్ నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

సమస్యల పరిష్కారానికి సమన్వయంతో పనిచేయాలి

- కనగల్ మండల సమావేశంలో ఎంపీపీ కరీం పాషా

కనగల్ : సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ కరీంపాషా

నల్లగొండ సిటీ, జనవరి 12 : మండలంలోని గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీపీ కరీం పాషా సూచించారు. కనగల్ ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా పలు శాఖలకు సంబంధించిన సమస్యలను సర్పంచులు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. విద్యుత్ ఏఈ మాట్లాడుతూ గ్రామాల్లో 10 శాతం మంది మీటర్లు లేకుండా విద్యుత్ వినియోగిస్తున్నారని వారికి ప్రభుత్వం కల్పించే 200 యూనిట్ల విద్యుత్ వర్తించదని అన్నారు. అలాంటి వారు రూ. 1700 చెల్లించి విద్యుత్ కనెక్షన్ తీసుకోవాలని కోరారు. వైద్యారోగ్యశాఖ అధికారులు మాట్లాడుతూ రేగట్టెలో పీహెచ్‌సీ సబ్ సెంటర్ ఏర్పాటుకు ప్రభుత్వం వసతి కల్పించాలని కోరారు. దాంతో తాసీల్దార్ జ్యోతి మాట్లాడుతూ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకపోతానని పేర్కొన్నారు. నీటి ఎద్దడి లేకుండా చూసి గ్రామాల్లో తాగునీటి సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని అధికారులకు విన్నవించారు. ఎంపీడీఓ సోమసుందర్‌రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

చందంపేట, జనవరి 12 : క్రీడలతో మానసికోల్లాసం ఏర్పడుతుందని చిత్రియాల పీఏసీఎస్ జాల నర్సింహారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని బుడ్డోనితండాలో మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. అనంతరం క్రీడాకారులకు క్రికెట్ కిట్లను పంపిణీ చేశారు. తొలి రోజు రేకులగడ్డ, పెద్దమూల జట్లు తలపడగా రేకులగడ్డ జట్టు గెలుపొందింది. కార్యక్రమంలో సర్పంచులు కాకనూరి రంగయ్య, బాలు, ఎడ్ల లక్ష్మమ్మ అంజయ్య, రావుల శ్రీనివాస్, జగన్, వెంకటయ్య, అంకులు పాల్గొన్నారు.

శాలిగౌరారం : మండలంలోని ఆకారం గ్రామంలో అంబేద్కర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి క్రికెట్ క్రీడా పోటీలను సర్పంచ్ కందాల సమరాంరెడ్డి ప్రారంభించారు.కార్యక్రమంలో ఎంపీటీసీ వలిశెట్టి చంద్రకళాదశరథ, అక్కెనపెల్లి లింగయ్య, ఐతగోని వెంకన్న, బైరు నాగరాజుగౌడ్ పాల్గొన్నారు.

15 మంది బాల కార్మికులకు విముక్తి : డీఎస్పీ వెంకటగిరి

మిర్యాలగూడ, జనవరి 12: బాల కార్మికుల నిర్మూలన కోసం చేపట్టిన ఆపరేషన్ స్మైల్-10లో ఇప్పటివరకు 15మంది బాలలను విముక్తి చేసినట్లు డీఎస్పీ వెంకటగిరి శుక్రవారం తెలిపారు. మిర్యాలగూడ సబ్ డివిజన్ పరిధిలో హాలియా ఎస్ఐ ఎం.శోభన్‌బాబు ఆధ్వర్యంలో నలుగురు పోలీస్ సిబ్బందితోపాటు చైల్డ్ లైన్, లేబర్ డిపార్ట్‌మెంట్ కలిసి అన్ని మండలాల్లో తనిఖీలు చేపట్టగా 15 మంది బాల కార్మికులకు విముక్తి కలిగించి వారి తల్లిదండ్రులకు అప్పగించినట్లు తెలిపారు.

ఐక్యమత్యంతోనే సమాజ అభివృద్ధి : ఐద్వా

నల్లగొండ న్యూస్ పాఠశాలలో ముగ్గులు పరిశీలిస్తున్న ప్రిన్సిపాల్ తిరుమల్ రెడ్డి, హెచ్ఎం గంట్ల పద్మ

రామగిరి, జనవరి 12 : ప్రజలు ఐక్యమత్యతో ఉంటేనే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని ఐద్వా జిల్లా కార్యదర్శి పాలడుగు ప్రభావతి అన్నారు. ఐద్వా ఆధ్వర్యంలో శుక్రవారం నల్లగొండ, కనగల్ మండల కేంద్రాల్లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా సం ఘం ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం విజేతలకు జగిని వెంకన్న ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఐద్వా కనగల్ ముండల కార్యదర్శి ఎండీ సుల్తానా పాల్గొన్నారు.

న్యూస్ పాఠశాలలో..

నల్లగొండ : సంక్రాంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని నియో ఇంగ్లిష్ వర్డ్ స్కూల్(న్యూస్)లో విద్యార్థులకు ముగ్గుల పోటీలు, నృత్య ప్రదర్శనలు నిర్వహించింది. అనంతరం విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గంట్ల అనంత రెడ్డి, ప్రిన్సిపల్ అలుగుబెల్లి తిరుమల్ రెడ్డి, హెచ్ఎం గంట్ల పద్మ, ఆల్గుబెల్లి స్పందన, విజయలక్ష్మి, జ్యోతి, పర్వత్ రెడ్డి, జగన్ రెడ్డి, ఫాతిమా, రమాదేవి, కారిక్ రెడ్డి పాల్గొన్నారు.

- నకిరేకల్ : నకిరేకల్ 15వ వార్డులో కాంగ్రెస్ మైనార్టీ విభాగం ఆధ్వర్యంలో మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విజేతలకు ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి పుష్ప పాల్గొని బహుమతులు ప్రదానం చేశారు .

నకిరేకల్‌లో విజేతలకు బహుమతులు అందిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి పుష్ప

సీజ్ చేసిన వాహనాల వేలం

మిర్యాలగూడ, జనవరి 12 : మిర్యాలగూడ ఎక్సైజ్‌శాఖ పరిధిలో వివిధ కేసుల్లో సీజ్ చేసిన నాలుగు ద్విచక్ర వాహనాలు, ట్రాక్టర్ ట్రాలీ, కారుకు మిర్యాలగూడ ఎక్సైజ్‌శాఖ కార్యాలయం వద్ద శుక్రవారం వేలం వేసినట్లు ఎక్సైజ్ సీఐ మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఎంవీఐ శ్రీనివాస్‌రెడ్డి రూపొందించిన అంచనాల ప్రకారం వాహనాలను విక్రయించగా రూ.3.74లక్షలు వచ్చాయని, వీటిని ప్రభుత్వ ఖజానాకు జమ చేసినట్లు పేర్కొన్నారు.

'పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం తగదు'

నీలగిరి, జనవరి 12 : పట్టణంలో పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం తగదని నల్లగొండ ఇన్‌చార్జి మున్సిపల్ చైర్మన్ అబ్బగోని రమేశ్ అన్నారు. నల్లగొండ పట్టణంలోని పలు వీధుల్లో పారిశుధ్య పనులను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. వీధుల వెంట ఎక్కడ కూడా చెత్త లేకుండా చుడాలన్నారు. అనంతరం రోడ్లపై ఉన్న గుంతలను ఆయన దగ్గరుండి పూడ్చివేశారు. ఆయన వెంట మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు ఉన్నారు.

18 నుంచి మైనార్టీ కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తులు

గుర్రంపోడు,జనవరి 12 : మండలంలోని పిట్టలగూడెంలో గల మైనార్టీ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం ప్రవేశానికి ఈనెల 18 నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ మహ్మద్ ఫారూక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో ఎంఈసీ, సీఈసీలో ప్రతి గ్రూప్‌లో 40 సీట్లు ఉన్నట్లు పేర్కొన్నారు. ఇందులో 30 సీట్లు మైనార్టీ విద్యార్థులకు, పది సీట్లు నాన్ మైనార్టీలకు మెరిట్ ఆధారంగా కేటాయించనున్నట్లు చెప్పారు. కళాశాలలో ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు, నాణ్యమైన విద్య, భోజనం ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. వివరాలకు 8464850954,8886508523 నంబర్లను సంప్రదించాలని కోరారు.